
5
YEARS
4000+
STUDENTS
AUTONOMOUS
MLEW
byte XL
CELEBRATING
5 YEARS
OF PARTNERSHIP AND IMPACT


5
YEARS
4000+
STUDENTS
MLEW
byte XL
CELEBRATING
5 YEARS
OF PARTNERSHIP AND IMPACT
EMPOWERING
WOMEN IN TECH
CELEBRATING
5 YEARS
OF IMPACT
MLEW
byte XL

# byteXL and MLWEC mark 5 yrs of transforming edu

**EXPRESS NEWS SERVICE** @ Vijayawada

MALINENI Lakshmaiah Women's Engineering College (MLWEC) in Guntur, marked five years of partnership with leading edtech platform byteXL, which has empowered hundreds of women engineers with industry-relevant skills and improved career opportunities.

Starting in 2020 with 350 students, the collaboration has expanded significantly, training over 1,250 students annually through byteXL's innovative tech education platform. The partnership has driven notable gains in student confidence, technical skills, and placement outcomes.

Chairman of MLWEC, Dr Malineni Perumallu, said, "This collaboration has redefined our academic approach and helped students gain the competence and confidence needed to excel in technology. byteXL's support has strengthened our curriculum and contributed to a steady rise in admissions."

**byteXL and MLWEC Celebration of 5 Years of Partnership of transforming education held on 26-05-2025**

ఆంధ్రప్రభ

# బైట్ ఎక్సెల్ సంస్థతో కార్పొరేట్ స్థాయి శిక్షణ లభిస్తుంది

■ ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థినిలు



**వట్టిచెరుకూరు, మే 26, (ఆంధ్రప్రభ):** బైట్ ఎక్సెల్ సంస్థతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి శిక్షణ లభిస్తుందని మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళల ఇంజినీరింగ్ కళాశాలలో ప్రముఖ ఐటీ శిక్షణ సంస్థ బైట్ ఎక్సెల్‌తో కలిసి ఐదేళ్లగా కొనసాగుతున్న భాగస్వామ్యాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని కళాశాలలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బైట్ ఎక్సెల్ సంస్థ చీఫ్ సేల్స్ ఆఫీసర్ చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పెరువమాళ్ళు మాట్లాడుతూ..బైట్ ఎక్సెల్ సంస్థతో కలసి పనిచేయడంతో విద్యార్థులకు ఇండస్ట్రీ అవసరాలైన టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఇంటర్వ్యూలకు అవసరమైన ప్రిపరేషన్, కార్పొరేట్ స్థాయి శిక్షణ లభిస్తుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అగ్రశ్రేణి ఐటీ కంపెనీలతో



కార్యక్రమంలో పాల్గొన్న హెచ్వోడీలు, అధ్యాపకులు, విద్యార్థినీలు.

ఇండస్ట్రీ కనెక్ట్స్ ఏర్పడుతున్నాయని, ప్లేస్మెంట్ల శాతం గణనీయంగా పెరిగింద న్నారు. విద్యార్థులు ఏచంచర్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్, టెక్ మహీంద్రా వంటి సంస్థల్లో ఉపాధి పొందడం జరుగుతుందని తెలియజేశారు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా బైట్ ఎక్సెల్ ఇచ్చే శిక్షణ వల్ల విద్యార్థులు ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్, డెవలప్మెంట్, ఏఐ/ఎల్ వంటి తాజా టెక్నాలజీలపై ప్రావీణ్యం సాధిస్తున్నారని చెప్పారు. బైట్ ఎక్సెల్ సంస్థ భాగస్వామ్యంతో విద్యార్థులు తక్కువ సమయంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు పొందే స్థాయికి ఎదగడం, స్వయంగా ప్రాజెక్టులు చేయగలిగే నైపుణ్యాలు అలవడటం, ఉద్యోగాలలో తమ సత్తా చాటేందుకు సిద్ధంగా మారడం జరిగిందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ బైట్ ఎక్సెల్ సంస్థ శిక్షణతో తాము విశ్వాసంతో పాటు, టెక్నాలజీపై పట్టుదల, ఇంటర్వ్యూకు సంసిద్ధత, ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించగలిగామని, జాబ్‌కు తగిన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకున్నామని, కంపెనీల ప్రాసెస్ ఎలా ఉంటుందో, మాక్ ఇంటర్వ్యూలు, రిజ్యూమ్ ప్రిపరేషన్ వంటి అంశాల్లో స్పష్టత వచ్చిందని ఆనందం వ్యక్తంచేస్తూ సంస్థ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం బైట్ ఎక్సెల్ సంస్థ ప్రతినిధులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డా.డి.శ్రీనివాస కుమార్, ప్రిన్సిపాల్ డా.జె.అప్పారావు, అకాడమిక్ ప్రొఫెసర్ జంపని కిషోర్ బాబు, ట్రైనింగ్ ప్లేస్మెంట్ డైరెక్టర్ డా.కె.శ్వేత, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు, బైట్ ఎక్సెల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన శిక్షణ

**పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే:** మండలంలోని పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బైటెక్సెల్ సంస్థతో మలినేని భాగస్వామ్యం ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ముఖ్య అమ్మకం అధికారి చరణ్ తాడేపల్లి, కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు, సంచాలకులు దేవిరెడ్డి శ్రీనివాస్‌కుమార్, ప్రిన్సిపల్ జెట్టి అప్పారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పెరుమాళ్లు మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుంటే మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రవాణా ఖర్చుల కింద చెల్లించేది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏడాదికి బాలురకు రూ.6 వేలు, బాలికలకు రూ.8 వేలు ఇవ్వాలని సంకల్పించింది. కార్పొరేషన్ పరి

# విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్‌పై శిక్షణ




ప్రత్తిపాడు: ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని మలినేని కళాశాలల చైర్మన్ మలినేని పెరుమాళ్లు అన్నారు. ఐటీ శిక్షణ సంస్థ బైట్ ఎక్సెల్, మలినేని కళాశాల భాగస్వామ్యం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం స్థానిక కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైట్ ఎక్సెల్‌తో కలిసి పనిచేయడంతో విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఇంటర్వ్యూలకు అవసరమైన ప్రిపరేషన్, కార్పొరేట్ స్థాయి శిక్షణ లభిస్తుందన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన బైట్ ఎక్సెల్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ చరణ్ తాడేపల్లి మాట్లాడుతూ.. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా బైట్ ఎక్సెల్ తాజా టెక్నాలజీపై ఇచ్చే శిక్షణతో విద్యార్థులకు ఉపకరిస్తుంద